ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత

- బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేశ్

నవతెలంగాణ-చండూరు

ఆధ్యాత్మిక చింతతోనే మానసిక ప్రశాంత పెంపొందుతుందని, బిఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. సోమవారం గట్టుపల్ మండల కేంద్రంలో శ్రీబీరప్పకామరతి గుడిలో జరిగిన పూజాకార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో తనకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గొర్రెలమేకల పెంపకందారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల.బాలరాజు, వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోనపురి కవిత,మంగ వెంకటేష్ లు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బీరప్ప గొర్రెల పెంపకందార్ల అధ్యక్షుడు కుండె సత్తయ్య, గట్టుప్పల కురుమ సంఘం అధ్యక్షుడు కుండె శ్రీశైలం, మందుల నరసింహ, బండ వేణు, బోడిసె శ్రీశైలం, చంద్రయ్య, కులపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, మండల హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు చిలుకూరి పరమేష్ బాబు ఆకస్మికంగా మరణించినందున వారి కుటుంబ సభ్యులను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డా నాగంవర్షిత్‌రెడ్డి పరామర్శించి, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పార్టీ తరపున కార్యకర్తలు నాయకులు అందరు కలిసి రూ.70,000 ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, తడకమల్ల శ్రీధర్, భూతరాజు శ్రీహరి, కోమటి ఓంకారం, సముద్రాల వెంకటేశ్వర్లు, బోడ అంజనేయులు, దుస్స గణేష్, ఇరిగి ఆంజనేయులు, కటకం నరేష్, చెనగాని శేఖర్, రావిరాల ఓంకారం, భూతరాజు స్వామి, శివర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉత్కంఠకు... నేడు తెర

- నేడు పార్లమెంట్ ఓట్ల లెక్కింపు • తేలనున్న నేతల భవితవ్యం
- మధ్యాహ్నం వరకే వెలువడనున్న ఫలితం • గెలుపుపై అభ్యర్థుల ధీమా

పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నడంతో ఉత్కంఠకు తెరపడనుంది. పోలింగ్ పూర్తయ్యాక 22 రోజుల తర్వాత ఫలితాలు రానున్నడంతో అందరిలో టెన్షన్ నెలకొంది. పోలింగ్ నుంచి ఇప్పటివరకు అభ్యర్థుల గెలుపోటములపై ప్రజల్లో తీవ్ర చర్చ సాగింది. పోలింగ్ సరళి, సామాజిక వర్గాల, పార్టీల బలబలాలను బేరీజు వేసుకుని అభ్యర్థుల గెలుపు లపై అంచనాలు వేసుకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారనే చర్చ జోరుగా సాగుతుంది. ప్రధాన పార్టీలు అభ్యర్థులు బరిలో ఉండడంతో వారి గెలుపోవటం లపై సవాలు విసురుకుంటున్నారు .ఒక దశలో బెట్టింగ్‌లు కాస్తున్నారు. ఎప్పుడెప్పుడు అని ఎదురు చూస్తున్నా కౌంటింగ్ తేదీ రానే వచ్చింది. నేడు ఉదయం 8 గంటలకే కౌంటింగ్ ప్రారంభం కానుంది మధ్యాహ్నం నాటికి నల్గొండ, భువనగిరి పార్లమెంటుల ఫలితం తేలనుంది.



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గలో ఎవరు గెలుస్తారనే చర్చ జోరుగా సాగుతుంది. ప్రధాన పార్టీలు అభ్యర్థులు బరిలో ఉండడంతో వారి గెలుపోవటం లపై సవాలు విసురుకుంటున్నారు ఒక దశలో బెట్టింగ్లు కాస్తున్నారు. ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా కౌంటింగ్ తేదీ రానే వచ్చింది. నేడు ఉదయం 8 గంటలకే కౌంటింగ్ ప్రారంభం కానుంది మధ్యాహ్నం నాటికి నల్గొండ, భువనగిరి పార్లమెంటుల ఫలితం తేలనుంది.

వీరి మధ్యే పోటీ...

నల్గొండ, భువనగిరి పార్లమెంట్ పరిధిలో ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ ప్రధానంగా నెలకొంది. నల్గొండ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మధ్య పోటీ నెలకొంది. వీరితోపాటు అనేకమంది స్వతంత్రులుగా పోటీ చేసినప్పటికీ అంతా ప్రభావం చూపే అవకాశం లేదు. వీరిలో ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ప్రధానంగా నల్గొండ పార్లమెంట్ పరిధిలో సూర్యాపేట తప్ప మిగిలిన ఆరు నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండడం, ఈ పార్లమెంట్ పరిధిలో ఇద్దరు మంత్రులు ఉండడం అన్ని నియోజకవర్గాల్లో వీరికి పట్టు ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ బలంగా ఉండడంతో అతని గెలుపు సునాయాశంగా కనిపిస్తుంది. రాష్ట్రంలోనే రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వస్తుందని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఐదు నెలల కాలంలోనే వ్యతిరేకత వచ్చిందని రైతులు, కార్మికులు, మహిళలు బిఆర్ఎస్ పార్టీకి ఆదరిస్తున్నారని, తన గెలుపు ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ధీమా లో ఉన్నారు. దేశవ్యాప్తంగా మోడీ చరిష్మా నడుస్తుందని బిజెపికి అనుకూల పవనాలు ఉన్నాయని మెజార్టీ ప్రజలు తమకు ఓటు వేశారని, నిశ్శబ్ద విజయం సాధించబోతున్నట్లు బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

భువనగిరిలో....

భువనగిరి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండడంతో ఇరుపార్టీల అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమాలో వారు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థి మల్లేశం బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ప్రధానంగా పోటీపడుతున్నారు. పార్లమెంట్ పరిధిలో సిపిఎం అభ్యర్థి జహంగీర్ కు మంచి పేరు ఉండడంతో పాటు నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించడంతో అతనిపట్ల పేద ప్రజలు ఆదరాభిమానాలు చూపించారు. ఆయన గెలుపు కోసం పేద ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. ప్రజల మన్ననలు పొంది ఇప్పటికే నైతికంగా జహంగీర్ గెలిచారనే ప్రచారం జోరుగా నడుస్తుంది. ప్రజల చూపిన ఆదరాభిమానాలతో తన గెలుపు ఖాయమని సిపిఎం అభ్యర్థి జహంగీర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా గ్రామస్థాయిలో కాంగ్రెస్కు క్యాడర్ ఉండడం, పార్టీ అధికారంలో ఉండడంతో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తక్కువ ఓట్ల మెజార్టీతోనైనా గెలుస్తాడని ఆ పార్టీ నాయకులు ధీమాలో ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత కలిసివస్తుందని, క్షేత్రస్థాయిలో తమ పార్టీకి బలం ఉందని తన గెలుపు ఖాయమని బిఆర్ఎస్ అభ్యర్థి మల్లేశం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో బిజెపికి క్యాడర్ లేకపోయినప్పటికీ గతంలో ఎంపీగా పనిచేసిన అనుభవం ఉండడంతో పార్లమెంటు నియోజకవర్గం మొత్తంలో తన అనుచరుల గళ%శీ% ఉందని, మోడీ చరిష్మ కలిసి వస్తుందని తన గెలుపు ఖాయమని బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ధీమాలో ఉన్నారు.

పార్లమెంటు ఓట్ల లెక్కింపుకు7 హాళ్లు....98 టేబుళ్లు

నియోజవర్గ వారిగా లెక్కింపు

500 మంది సిబ్బంది నియామకం

నల్గొండ పార్లమెంటు ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాటు చేశారు. పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో ఒక్కొక్క నియోజకవర్గానికి 14 టేబుల్ చొప్పున మొత్తం 98 కేబుల్లో ఏర్పాటు చేశారు. పార్లమెంటు పరిధిలో 322 పోలింగ్ కేంద్రాలతో దేవరకొండ నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉండగా 264 పోలింగ్ కేంద్రాలతో మిర్యాలగూడ నియోజవర్గం చివరి స్థానంలో ఉంది. ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ను నియమించారు. ఒక్కొక్క టేబుల్ కు ముగ్గురు చొప్పున సిబ్బందిని నియమించారు దేవరకొండలో 22 రౌండ్లు మిర్యాలగూడలో 17 రౌండ్లుగా ఓట్లు లెక్కించనున్నారు. ఏడుగురు ఇన్చార్జులు ఒక్కొక్క ఇంచార్జి కి 14 మంది సిబ్బంది నియమించగా ఏడుగురని హాల్ ఇన్చార్జిగా నియమించారు. 42 మంది కౌంటింగ్ సిబ్బంది ఆయా విభాగాలు కలుపుకొని మొత్తం 65 మంది సిబ్బంది ఒక్కొక్క నియోజకవర్గానిలో ఓట్ల లెక్కింపుకు విధులు నిర్వర్తించనున్నారు. మొత్తంగా సుమారు 500 మంది సిబ్బంది విధుల్లో పాల్గొననుండగా మధ్యాహ్నం 1:30 వరకు ఫలితం తేలనుంది.



అనంతరామశర్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

- నిజాయితీ,నిబద్ధత, బాధ్యత, అంకితభావంతో పనిచేసిన గొప్ప వ్యక్తి
- అనంతరామశర్మ సంస్మరణ సభలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి,కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ- కట్టంగూర్



నిజాయితీ, నిబద్ధత, బాధ్యత, అంకితభావంతో పనిచేసిన త్యాగమూర్తి పెన్నా అనంతరామ శర్మ అని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆల్ ఇండియా కిసాన్ సంఘం ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ సంస్మరణ సభ మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీతోనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని నమ్మి చిన్ననాటి నుండి చివరి శ్వాస వరకు నిజాయితీతో పని చేశానని కొనియాడారు. నాడు అనేక నిర్బంధాల నడుమ పేద ప్రజల కొరకు అనేక పోరాటాలు చేశారని దోపిడీ అసమానతలు లేని సమాజం కమ్యూనిస్టు తోనే సాధ్యమని ఆయన బలంగా నమ్మే వారిని తెలిపారు నేడు మతోన్మాద శక్తులైన బీజేపీ పార్టీపై పోరాడేందుకు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు మేలు చేకూర్చే అనేక చట్టాలు కమ్యూనిస్టుల పోరాటాలతోనే రూపుదిద్దుకున్నాయని అన్నారు దేశవ్యాప్తంగా అనేక సాయిధ పోరాటాలను చేసిన ఘనత కమ్యూనిస్టులను అన్నారు. కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ అనంతరామశర్మతో తనకు 40 ఏళ్ల అనుబంధం ఉందని ఎన్నో విలువైన సూచనలు సలహాలు ఇచ్చేవారని ఈ ప్రాంతంలో నాడు జరిగిన అనేక పోరాటాలకు ఆయన మార్గ నిర్దేశం చేసే వారిని పేర్కొన్నారు ఎంతోమంది నాయకులకు స్ఫూర్తిదాయకుడయ్యాడని, అదర్శవంతమైన రాజకీయాలకు మారుపేరుగా నిలిచాడని అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కమ్యూనిస్టులు బలంగా కొట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా అండగా నిలబడేది కమ్యూనిస్టులేనని అన్నారు పేద ప్రజల పక్షాన నిర్వహించే పోరాటాల ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అందుతుందని అన్నారు. సిపిఎం మాజీ శాసనసభ పక్ష నేత జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ జీవితమంతా త్యాగాలను చేస్తూ పేదల కొరకు అనేక పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ బలపడాలని కమ్యూనిస్టు ఉద్యమం బలపడడం ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని నమ్మిన వ్యక్తి అనంతరామ శర్మని ఉమ్మడి జిల్లాలో జరిగిన అనేక వామపక్ష ఉద్యమాలకు ఆయన సలహాలు సూచనలు చేసేవారని తాము పోరాటాలు చేసే సమయంలో ఎదురయ్యే సమస్యలకు చక్కని పరిష్కారాలు చూపే వారని చెప్పారు. ఆయన మృతి పార్టీకి ,ప్రజలకు తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నాయకులు నారి ఐలయ్య, డబ్బికారి మల్లేష్, కందాల ప్రమీల, బండ శ్రీశైలం దండంపల్లి సత్తయ్య పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు ఎన్నా నర్సిరెడ్డి, చిలుమల రామస్వామి, కట్ట బక్కయ్య, గోలి స్వామి, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చేగోని సాయిలు, మాజీ సర్పంచ్ పనస సైదులు, ఉపసర్పంచ్ గండమల్ల సుమలత, అనంతరామ శర్మ కుమారులు రవికాంత్ శర్మ, యాదగిరి శర్మ, సురేష్ శర్మ అల్లుడు నరసింహమూర్తి, ఆయన అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







కొలను వెంకట్‌రెడ్డి మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పెద్ద బావ కొలను వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

ముదిరెడ్డి భాగ్యమ్మ మృతికి సంతాపం

మండలంలోని నరసింహపురం గ్రామానికి చెందిన ముదిరెడ్డి భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



క్రమంగా పెరుగుతున్న మూసీనీటిమట్టం

నవతెలంగాణ-కేతపల్లి

ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండవ పెద్ద ప్రాజెక్టు మూసి రిజర్వాయర్ నీటిమట్టం క్రమంగా పెరుగుతుంది. ఏసంగి సాగుకు 4 విడతల అనంతరం ఏప్రిల్ లో ప్రాజెక్టు నీటిమట్టం 617 అడుగలకు పడిపోయింది . ఇటీవల ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు వరద నీరు వచ్చి చేరడంతో మూసి ప్రాజెక్టు నీటిమట్టం 635.10 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుతం 635.10 లకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుతం 2.21 టీఎంసీల నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నిండుతున్నందున పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని డ్యామ్ ఇంజనీర్ ఉదయ్ కుమార్ తెలిపారు.

కొండమల్లేపల్లిలో భారీ వర్షం

- ఇబ్బందులు పడ్డ ప్రజలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గత మూడు రోజులుగా బానుడు భగభగ మండుతూ ఉక్కపోతతో ప్రజలు ఎండకు ఎంతో ఇబ్బందులు పడ్డ ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ఒక్కసారి వాతావరణం చల్లబడి ఉరుముల మెరుపులతో మూడు గంటల పాటు భారీ వర్షం కురిసింది దీంతో పచ్చర్ల బావి కుంట కట్టతెగి వర్షపు నీరంతా దిగున ఉన్నటువంటి గౌరీకుంట తండా గ్రామం వీధుల వెంట వరద నీరు వాగును తలపిస్తూ ఉప్పొంగి పారింది రాత్రి ఇండ్లలోకి వర్షపు నీరు భార్య వచ్చి చేరడంతో కరెంటు లేక ప్రజలు బిక్కుబిక్కుమనుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదే విధంగా గుమ్మడవెల్లి గ్రామంలో కాల్వపల్లి రోడ్ లోని తోలమడుగు కాలనీలో వర్షపు నీరు మొత్తం వీధుల్లోకి వచ్చి చెరువుకుంటను తలపించింది దీంతో వర్షపు నీరంతా ఇలలోకి వచ్చి చేరడంతో రాత్రి కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆదివారం రాత్రి కృషి



నటువంటి భారీ వర్షానికి కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కుంటలు చెరువులోకి వర్షం నీరు భారీగా వచ్చి చేరింది రైతుల పొలాల్లో ఎటు చూసినా నీరు చెరువులను తలపించింది దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

బైపాస్ రోడ్డు ఒకటి లేదా రెండో ఆప్షన్ ప్రకారం నిర్మించాలి

- మూడో ఆప్షన్ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి-సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్గొండ పట్టణంలో నడిమధ్య నుండి కాకుండా జాతీయ రహదారి 565 బైపాస్ రోడ్డు ఆప్షన్ ఒకటి లేదా రెండు ప్రకారం నిర్మాణం ద్వారానే పట్టణ అభివృద్ధికి ఉపయోగపడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం అన్నారు. సోమవారం పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణానికి 565 రహదారి బైపాస్ రోడ్డు మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ హైవేస్ ఆర్ అండ్ బి వారి ప్రతిపాదనలు ఒకటి, రెండు, మూడు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది తక్కువ నష్టం జరుగుతూ ఎక్కువ ప్రయోజనాలు కలిగే ఒకటి ,రెండు ఆప్షన్ ప్రతిపాదనలను పంపకుండా పేద మధ్యతరగతి ప్రజల నివాసాల ఇండ్లు, ప్లాట్లు నష్టం జరిగే మూడవ ప్రతిపాదన పంపడం సరైనది కాదని సిపిఎం అభిప్రాయపడుతుందని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయదారులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పైసా పైసా కూడా పెట్టుకుని ప్లాట్లు కొనుక్కున్న వారికి నష్టం జరిగే విధంగా ఉన్నదని అన్నారు. కొంతమంది రాజకీయ నాయకుల ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ఉన్న మూడవ ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఒకటి లేదా రెండు ఆప్షన్ల ఎంపిక చేసుకోవడం ద్వారా వ్యవసాయ భూములు మాత్రమే భూసేకరణ జరుగుతుందని దాని




ద్వారా ఆ ప్రాంత భూములు ధరలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని, పారిశ్రామికంగా హెూటల్స్ ,మెకానిక్ షెడ్లు, షోరూమ్స్, ఇతర స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ రావడంతో పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు .తక్కువ నష్టంతో ఎక్కువ ప్రయోజనాలు ఉన్నటువంటి ఆప్షన్ ఒకటి మరియు రెండును ఎంపిక చేసుకోకుండా ఆప్షన్ మూడును ఎంపిక చేసుకోవడం వలన 2780 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రోడ్ల విస్తరణ విషయంలో సంబంధిత ఆర్ అండ్ బి మంత్రి జోక్యం చేసుకొని ప్రజలకు ఎక్కువ నష్టం జరిగే ఆప్షన్ మూడు ప్రతిపాదనను ఉపసమరించుకొని, తక్కువ నష్టంతో ప్రజలకు ఎక్కువ మేలు జరిగే ఒకటి లేదా రెండు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపి 565 నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల బాధితులతో కలిసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ నాయకులు అద్దంకి నరసింహ కుంభం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

శాసనమండలి ఉపఎన్నిక కౌంటింగ్‌లో షిఫ్ట్‌ల వారీగా విధులు

- మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు సహనంతో అప్రమత్తంగా పని చేయాలి
- గంట ముందే కౌంటింగ్ సిబ్బంది రిపోర్ట్ చేయాలి
- సిబ్బంది సెల్‌ఫోన్లకు అనుమతి లేదు
- రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



శాసన మండలి ఉపఎన్నిక కౌంటింగ్‌లో షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహించాలి...మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు సహనంతో అప్రమత్తంగా పని చేయాలి...గంట ముందే కౌంటింగ్ సిబ్బంది రిపోర్ట్ చేయాలి...సిబ్బంది సెల్ ఫోన్ లకు అనుమతి లేదు. ఇతర వస్తువులను ఏవి కూడా తీసుకురావద్దని సిబ్బందికి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు. సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి ఉప ఎన్నిక లెక్కింపు ప్రక్రియపై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియ లో ఎవరెవరి విధులు ఎలా ఉన్నాయి. వాటిని ప్రాసెస్ ప్రకారం ఎలా చేయాలనే దానిపైన శిక్షణ జరిగింది. ప్రాథమిక కౌంటింగ్ మొదలు నుండి ఎలిమినేషన్ ప్రక్రియ ద్వారా ఫలితం వెలువడేంత వరకు చేయాల్సినవి, చేయకూడని పనులకు సంబంధించి విపులంగా వివరంగా శిక్షణ ఇచ్చారు. శిక్షణ సందర్భంగా కౌంటింగ్ సిబ్బంది ఎంత వేగంగా జాగ్రత్తగా పనిచేస్తే అంత వేగంగా ఫలితాలు వస్తాయని రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. కౌంటింగ్ సిబ్బందికి షిఫ్ట్ ల వారీగా విధులను కేటాయించామని, ప్రతి ఒక్కరూ గంట ముందుగానే రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనడానికి వచ్చేవారు సెల్ఫోన్లు తీసుకురావద్దని, బయటి నుండి ఎటువంటి వస్తువులు తీసుకురావద్దని, ఎటువంటి డ్రింక్స్ కూడా తీసుకురావద్దని తెలిపారు. కౌంటింగ్ నిర్వహించే సందర్భంలో ఒకరినొకరు గౌరవించుకొని కలిసిమెలిసి పనిచేయాలన్నారు. ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కావడంతో ఫలితం రావడానికి సమయం పడుతున్నందున మొదటి రౌండ్ నుండి చివరి రౌండు వరకు అప్రమత్తతతో, సహనంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పులిచింతల స్పెషల్ కలెక్టర్ నటరాజన్, డిఆర్డిఎ పిడి నాగిరెడ్డి, శిక్షణా కార్యక్రమాల నోడల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, ట్రైనర్ బాలు లు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన పల్లె ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం స్థానిక ఎంపీటీసీ ఇమ్మలపాక లక్ష్మీ వెంకన్న మృతురాలి కుటుంబానికి దశదినకర్మ సందర్భంగా క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోనె నరసింహారావు, చింతమల్ల శ్రీను, చింత మల్ల నరేష్, గాదె రాజు, ఇమ్మడపాక పరశురాములు, జిల్లా రామలింగం, కొత్తపెల్లి వెంకటయ్య పాల్గొన్నారు.



ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య !

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలం కొక్కిరేణి గ్రామానికి చెందిన గాజుల రవి(36) ఆర్టీసీ ఎయిర్ బస్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గత తొమ్మిది నెలల క్రితం పట్టణంలోని నయనగర్‌లో ఓ ఇంటిని కిరాయి తీసుకొని ఫ్యామిలీతో జీవనం సాగిస్తున్నారు. కుటుంబ సభ్యులు పని నిమిత్తం ఊరికి వెళ్ళగా భార్య ఫోన్ చేస్తుండగా ఫోన్ ఎత్తకపోవడంతో అనుమానం వచ్చి పక్కింటి వారికి ఫోన్ చేయగా వారు వచ్చి తలుపులు కొడుతున్నా పలకకపోవడంతో కిటికీలోంచి సోమవారం చూడగా గదిలో ఉన్న ఫ్యాన్‌కు ఉరేసుకొని చనిపోయి ఉన్నాడు.విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి భార్య భువనేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఏఎస్ఐ కెపి చారి తెలిపారు.

కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షునిగా గిరిబాబు

నవతెలంగాణ-అర్వపల్లి



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షునిగా బొర్ర గిరిబాబును నియమించినట్లుగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ నియామక పత్రాన్ని అందజేసినట్టుగా తెలిపారు. గిరిబాబు మాట్లాడుతూ.. తనని నియమించినందుకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, ఉపాధ్యక్షులు సతీష్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేల్పుల రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ మండల నాయకులు, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మినా.. కొరత సృష్టించినా చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



నకిలీ విత్తనాలు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు హెచ్చరించారు. సోమవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలిసి కలెక్టర్ వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మండల్ స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మండల లెవెల్ టాస్క్ ఫోర్స్ టీం విత్తన డీలర్ల షాపులను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో రైతులకు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులలో కూడా రెవెన్యూ, పోలీస్ శాఖ, మరియు వ్యవసాయ శాఖ అధికారులతో టీం ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రతిరోజు తప్పనిసరిగా మండల లెవెల్ టాస్క్ ఫోర్స్ టీమ్స్, మండల విత్తన డీలర్ల షాపులను తనిఖీ చేయాలని, రోజువారి రైతులకు విక్రయించే రిజిస్టర్లను పరిశీలించాలని, రైతులకు విత్తనాల విక్రయించేటప్పుడు రసీదు ఇస్తున్నారా లేదా అని అంశాన్ని పరిశీలించాలని మండల లెవెల్ టాస్క్ ఫోర్స్ టీమ్ ను కలెక్టర్ ఆదేశించారు. ఒకే రకమైన విత్తనాలు కావాలని డిమాండ్ లేదని, కావున విత్తన డీలర్లు కృత్రిమ కొరత సృష్టించకూడదని, నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని అందరి అధికారులకు కలెక్టర్ సూచించారు. చెక్ పోస్టుల దగ్గర కల్తీ విత్తనాల సరఫరాపై నిఘా ఉంచి కల్తీ విత్తనాలు జిల్లా లోకి ప్రవేశించకుండా అందరి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెబ్ ఎక్స్ సమావేశంలో సూచించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత సీజన్లలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిని కూడా ఎంక్వయిరీ చేస్తూ నిగా పెట్టాలని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై నిగా పెట్టాలని టాస్క్ ఫోర్స్ ఆదేశించారు. స్టేట్ చెక్ పోస్టులు డిస్టిక్ బోర్డర్ చెక్పోస్టుల వద్ద నిగా పటిష్టం చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ వివేక్ వీడియో కాల్ గర్స్ లో జిల్లా స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డీవోలు, తాసిల్దార్లు, వ్యవసాయ అధికారులు, పోలీసు అధికారులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. శ్రీకాంత్

నవతెలంగాణ-సూర్యాపేట

ట్రాన్స్ పోర్ట్ రంగంలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులందరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. శ్రీకాంత్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో యస్. యాదగిరి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో వస్తు రవాణా, ప్రయాణికులను ఒకచోటి నుండి మరొక చోటికి చేర వేయటంలో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. చదువుకున్న యువకులు స్వయం ఉపాధిని ఆటో, లారీ, కారు, ట్రాక్టర్ ద్వారా పొందుతుంటే ప్రభుత్వాలు వారికి తోడ్పాటు ఇవ్వకపోగా జరిమానాలు విపరీతంగా పెంచటం వలన కార్మికులకు ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు. మోటారు వాహన చట్టాన్ని సవరించటం వల్ల ట్రాన్స్ పోర్ట్ యజమానులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భలలో డ్రైవర్లకు ట్రామా సెంటర్స్ అందుబాటులో లేవన్నారు. ప్రభుత్వాలు విద్యా, వైద్యం రంగాలను ప్రయివేటు చేయటం వలన కార్మికులపై ఆర్థిక భారాలు పెరిగాయాని విమర్శించారు. కార్మికుల ప్రాణాలకు రక్షణ, కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి యం. రాంబాబు, పి డేవిడ్, కే. కిషోర్ కుమార్, యం. యల్లయ్య. బి.చిరంజీవి. సీఐటియు జిల్లా నాయకులు యాతాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

- మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులదే విజయమని మాజీ ఎంపి, పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రెండున్నర తలక్షల సభ్యత్వం కలిగిన బీఆర్ఎస్ పార్టీ పటిష్ఠమైన స్థాయిలో ఉందన్నారు. జిల్లాలో జెడ్పిచైర్మెన్ పదవి నుండి గ్రామాల్లో సర్పంచ్‌లు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు బిఆర్ ఎస్ పార్టీ వారే ఉన్నారని తెలిపారు. జిల్లాలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి నాయకత్వంలో ప్రజల కోసం అనేక సంక్షేమ పధకాలను అమలు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేకమంది మంత్రులు ముఖ్యమైన పదవి కోసం పోటీ పడుతున్నారని, రేవంత్ రెడ్డి ఎక్కువ కాలం సిఎంగా వుండరని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకాలంలో కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ ఎస్ పార్టీ మాత్రమే పోరాటం చేసిందని ఆయన అన్నారు. ఎంఎల్ సి ఉప ఎన్నికలో రాకేష్ రెడ్డి విజయం సాధిస్తారని, అదేవిధంగా ఎంపి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మంచి ఫలితాలు సాధిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్, కోదాడ మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జెడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఎంపిపి బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి జీడి భిక్షం, పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

నిజాయితీ అధికారులపై నిందలు మానండి

- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నిజాయితీగా ఉన్న అధికారులపై నిందలు వేయడం మానాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత అధికారిగా రాష్ట్రస్థాయి బీసీ సంక్షేమం, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఐఎఎస్ మరియు గ్రూప్ వన్ ఆఫీసర్ మల్లయ్య బట్టుపై ఒక పత్రికలో, యూట్యూబ్ చానల్లో ఆధారాలు లేకుండా ఊహాజనిత వార్త ఇవ్వడం సరైంది కాదని, ఈ అధికారులు సర్వ శిక్ష అభియాన్‌లో 2,400 కోట్లు కుంభకోణం చేయడానికి భారీ స్కెచ్ వేసినట్టు వార్తల్లో చెప్పారని అన్నారు. తప్పు చేస్తే ఆధారాలతో బయట పెట్టాలని, అంతేకానీ ఊహాజనిత వార్తలు రాసి నిజాయితీ పరులైన అధికారులను నిందిస్తే సభ్య సమాజం క్షమించదని అన్నారు. ఈ తప్పుడు వార్తలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



6,7వ తేదీల్లో సీపీఐ(ఎం) శిక్షణా తరగతులు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 6, 7వ తేదీలలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ మేరకు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడం కోసం పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు 200 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాళ శంకర్ రెడ్డి, మండల నాయకులు తాటి విజయమ్మ, అంతయ్య, జొగునురి దేవరాజ్, ముత్తయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇట్టా ఉంటే.. చదివేదెట్టా..

- బురదమయంగా మారిన పాఠశాల

నవతెలంగాణ-కోదాడరూరల్



రానురాను ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా తయారవుతోంది. వాటిలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలలో తరగతులు మొదలవుతున్నాయి. కానీ వాటిలో వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. దీంతో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడానికి విముఖత చూపుతున్నారు. ఒకవైపు పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను తమ పాఠశాలలో చేరాలి అని కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు. కానీ ఆ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు ఎటువంటి కృషి చేయకపోవడం విడ్డూరం. మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో ఆదివారం రాత్రి వచ్చిన భారీ వర్షానికి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వర్షపు నీరు విద్యార్థులు ఆడుకునే ఆటస్థలంలోకి చేరడంతో మొత్తం బురదమయంగా మారింది. ఆ పాఠశాలలోకి గ్రామానికి చెందిన కొన్ని పశువులు చేరి సేద తీరుతున్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారి కన్నా పాఠశాల క్రిందకి ఉండటంతో పాఠశాలలోకి నీరు చేరుతుంది అని గ్రామస్తులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి త్వరలో పాఠశాల పునః ప్రారంభం అవుతుంది కావున మరమ్మత్తులు, విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు పాఠశాలలో కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి అని గ్రామస్తులు కోరుతున్నారు.

పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం: ఎంఈఓ సలీం షరీఫ్

ప్రధాన రహదారి కన్నా పాఠశాల లోతు తక్కువ ఉండటం వలన రహదారిపై ప్రవహించే నీరు పాఠశాలలోకి చేరుతోందని, మట్టిని పోయించి నీరు రాకుండా చూస్తానని ఎంఈఓ సలీం షరీఫ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తానని తెలిపారు.

సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైనది

- స్టార్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో.. ఎమ్మెల్యే మందుల సామేలు



నవతెలంగాణ-తిరుమలగిరి

సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, వైద్యులు దైవ సమానులని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని సూర్యాపేట రోడ్డులో డాక్టర్ నారాయణ స్వామి నాయక్ జనరల్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్, మేనేజింగ్ డైరెక్టర్ కందుకూరి అంబేద్కర్ నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మందుల సామేల్ వారితో పాటు ఎస్ ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు శాసన మండల సభ్యులు బల్మూరి వెంకట నర్సింగరావు, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై హాస్పిటల్‌ను ప్రారంభించారు. వారికి హాస్పిటల్ యాజమాన్యం స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం హాస్పిటల్‌ను పరిశీలించి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ ప్రాంత జనాభాకు అనుగుణంగా హాస్పిటల్‌ను ప్రారంభించడం శుభపరిణామమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. సమాజంలో వైద్యవృత్తి పవిత్రమైనదని, వైద్యులు దైవ సమానులని, వైద్య చికిత్స కోసం వచ్చే ప్రజలకు తగిన సమయంలో వైద్యం అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఈ హాస్పిటల్ రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెంది ప్రజల మన్ననలు పొందాలని కోరారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, నాయకులు గిలకత్తుల రాము, పాలకుర్తి రాజయ్య తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌండిన్య గౌడసంఘం పట్టణ అధ్యక్షునిగా శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణ ఐఎన్‌టీయూసీ మాజీ అధ్యక్షుడు గాలి శ్రీనివాస్ గౌడ్‌ను కౌండిన్య గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ.. కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ నియామక పత్రం సోమవారం అందజేశారు. పట్టణంలోని కేఎల్ఎన్ నివాసంలో నియామక పత్రాన్ని గాలి శ్రీనివాస్ గౌడ్‌కు అందజేసి మాట్లాడారు. సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని గౌడ సంఘ నాయకులకు సహాయం అందించడంలో ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా గాలి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనని నియమించిన కేఎల్ఎన్ ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలిపి సంఘ అభివృద్ధికి శాయ శక్తుల పని చేస్తానని అందిస్తానని, అధ్యక్షుని ఆదేశానుసారం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ ప్రతినిధులు పుట్టా వెంకటేష్, నాయకులు కారింగుల అరవింద్, గుండగోని పాపారావు గౌడ్,దేశ గాని సాంబయ్య గౌడ్, ఉర్లుగొండ రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ మెకానిక్‌లకు సన్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల



లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం ఘనంగా నిర్వహించి, సైకిల్ మెకానిక్‌లను ఘనంగా సన్మానించారు. ఎన్నో సంవత్సరాల నుండి సైకిల్ రిపేర్ వృత్తిని జీవనోపాధిగా జీవిస్తున్న అఫ్జల్ మరియు సైదులులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు క్లబ్ కోశాధికారి యూసుఫ్ మాట్లాడుతూ పేదవాడి వాహనం అయినటువంటి సైకిల్ ఈరోజు మానవుల యొక్క ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా మారిందని, సైకిల్ తొక్కడం వల్ల వాతావరణంలో కాలుష్యాన్ని తగ్గించడం పాటు మెరుగైనటువంటి ఆరోగ్యాన్ని కూడా పెంపొందించుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు మోటార్ బైకులపై ప్రయాణాన్ని తగ్గించి సైకిల్ యొక్క ఉపయోగాన్ని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు రాచకొండ శ్రీనివాస్ రావు, సురేష్ ,వెంకటరెడ్డి ,చిలక రాజు శ్రీను, వజ్రపు శేఖర్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- పలు విత్తన దుకాణాల్లో అధికారులు, పోలీసుల తనిఖీ

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని పలువురి విత్తనాల దుకాణాలలో సోమవారం విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి ఎస్‌కె గౌస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారి ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా డీలర్లు తప్పనిసరిగా వచ్చే ప్రతి రైతులకు స్టాకు బోర్డు, ధరల పట్టిక కనపడేటట్లు ప్రదర్శించాలని వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలియజేసారు. డీలర్ అమ్మే ప్రతి సీడ్ కంపెనీ యొక్క ఇన్వాయిస్‌లను తనిఖీ సమయంలో చూపించాలని, రైతులకు నాణ్యమయిన విత్తనాలను సరఫరా చేయాలని, స్టాకు రిజిస్టర్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని తెలియజేసారు. అదే విధంగా విత్తనాలను ఎమ్‌ఆర్‌పి ధరలకు మించి అమ్మరాదని, ఏదైనా పత్తి విత్తనాలను కృత్రిమ కొరత



తిరుమలగిరి..

సృష్టించొద్దు అని డీలర్లకు హెచ్చరించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు మరియు డీలర్లు పాల్గొన్నారు.

తుంగతుర్తి:

అన్నదాతలకు ఎవరైనా వ్యాపారులు కల్తీ విత్తనాలు, నిషేధిత క్రిమిసంహారక మందులు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని సిఐ శ్రీను నాయక్ అన్నారు. సోమవారం ఎరువులు విత్తనాల షాపు యజమానులతో స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. ఎవరైనా నకిలీ పత్తి కంది మొక్కజొన్నతో పాటు ఇతర పంటలకు సంబంధించిన నాసిరకం విత్తనాలను



తుంగతుర్తి

విక్రయించరాదని అన్నారు. నిషేధిత క్రిమిసంహారక మందులు విత్తనాలు రైతులకు ఇవ్వరాదని హెచ్చరించారు. ఈ విషయంలో అధికారుల ఆకస్మిక తనిఖీలు ఉంటాయని అన్నారు షాపుల్లో నిల్వకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని కోరారు.నకిలీ విత్తనాలను విక్రయించే వ్యాపారులపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అనధికారికంగా విత్తనాలు అమ్మితే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. కల్తీ విత్తనాల విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని చట్టాలు కూడా కఠినంగా ఉన్నాయని ఈ విషయాన్ని వ్యాపారస్తులు దృష్టిలో పెట్టుకోవాలని కోరారు.వ్యాపారులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని కోరారు .ఈ సమావేశంలో ఎస్సై ఏడుకొండలు వ్యవసాయ



హుజూర్‌నగర్‌లో..

విస్తరణ అధికారి లక్ష్మీప్రసన్న, విత్తనాల ఎరువుల షాపుల డీలర్ల అధ్యక్షుడు పూసపల్లి యాదగిరి తో పాటు ఎరువుల షాప్ ల యజమానులు పాల్గొన్నారు.

కోదాడరూరల్:

రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలి అని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గుడిబండ రోడ్‌లో గల విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాధురి సీడ్స్, భవాని సీడ్స్, సింధూర సీడ్స్ దుకాణాలలోని విత్తనాలను తనిఖీ చేసి మాట్లాడుతూ రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ కల్తీ విత్తనాలు అమ్మకూడదని, నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువకి అమ్మకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారులు రాజు



కోదాడరూరల్

దేవప్రసాద్, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్:

ఫర్టిలైజర్ షాపు యజమానులు మరియు విత్తన విక్రయదారులు నకిలీ విత్తనాలు అయినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని పలు ఫర్టిలైజర్ షాపులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం స్థానిక రామస్వామి గట్టు వద్ద ఫర్టిలైజర్ షాపు డీలర్లు మరియు వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల రైతులు పెద్ద ఎత్తున ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని నకిలీ విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కూడా ఎవరు కూడా విక్రయించరాదన్నారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ షాప్ యజమానులకు వ్యవసాయ అధికారులు పలు సూచనలు చేశారు. సమావేశంలో వ్యవసాయ అధికారులు మరియు డీలర్లు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలో ఏడాది కింద కూల్చివేసిన మడిగెల చోట వెంటనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణపనులు పురపాలక సంఘం అధికారులు ప్రారంభించాలని, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అందుకు నిధులు కేటాయిస్తూ చొరవ చూపాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సముద్రాల సత్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ద్వారా వివిధ దుకాణ సముదాయాలు ఏర్పాటు అవుతాయని, అందుకు అనుగుణంగా పురపాలక సంఘానికి కిరాయిల రూపంలో దాదాపు రూ.లక్ష వరకు నెలవారీగా నిధులు సమకూరే అవకాశం ఉందని పేర్కొన్నారు.షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా మార్కెట్ పెరిగే అవకాశం ఉందన్నారు.ఉత్పత్తుల అమ్మకాలు పెరుగుతాయని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

మహిళలు బ్యూటీషియన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

మహిళలు బ్యూటీషియన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు.సోమవారం పట్టణకేంద్రంలోని షాదీఖానాలో అభయఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత బ్యూటీషియన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన తరగతుల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.బ్యూటీషియన్ కోర్సు సుమారు 45 రోజులపాటు కొనసాగు తుందన్నారు.ప్రతి ఒక్క మహిళ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.అనంతరం బ్యూటీషియన్ కిట్లను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ యూత్ ఎంపవర్‌మెంట్ డాక్టర్ మూర్తి, కో ఆర్డినేటర్ మంగ, బ్యూటీషియన్ టీచర్ మహేశ్వరి పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణకేంద్రంలోని ఇంద్రానగర్‌లో బర్రె ముత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు.స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కౌంటింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయింపు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఎన్నికల కౌంటింగ్ అబ్జర్వర్లు రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్, ఎండి ఎజ్జబా హుస్సేన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే జండగే సమక్షంలో నేడు 4 వ తేదీన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కార్యక్రమం సందర్భంగా 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఈవీవిఎం, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సిబ్బందిని రాండమైజేషన్ ప్రక్రియల ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరెడ్డి, కలెక్టరేట్ ఏఓ జగన్మోహన్,ప్రసాద్ పాల్గొన్నారు..



చెరువును తలపిస్తున్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండలపరిధిలోని గ్రామాలలో రోడ్లు గుంతలమయమై చెరువులను తలపిస్తున్నాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు అన్నారు.సోమవారం రేవనపల్లి, గోస్కొండ, పెద్దరావులపల్లి రోడ్లను ఆయన సందర్శించి మాట్లాడారు.రేవనపల్లి నుండి పెద్దరావులపల్లికి వెళ్లే రోడ్డుపై పెద్దపెద్దగుంతలు ఏర్పడి చెరువులను తలపిస్తున్నాయని విమర్శించారు. రేవనపల్లి గోస్కొండ మీదుగా వెళ్లాలంటేనే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు వర్షాలు కురుస్తుండడంతో ఇంకా ఎక్కువ ఇబ్బందులు ప్రయాణికులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రోడ్డు మాత్రం చాలా తీవ్రంగా గుంతలమయమై అనేక ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారని తెలిపారు.పెద్దరావులపల్లి వరకు ఉన్న దారి జిల్లాకేంద్రానికి ప్రధాన రహదారి కానీ రోడ్డు మొత్తం గుంతలమయం కావడంతో పోచంపల్లి నుండి బీబీనగర్ మీదుగా ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి గుంతలమయమైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుతాటి అశోక్, తుపల్లి బాల్‌రెడ్డి, దుబ్బాక దుర్గాప్రసాద్, మంకలి శివ,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఉరుములు మెరుపులతో కూడిన వర్షం

- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రాత్రి ఏడు గంటల నుండి, 8 గంటల వరకు, 11 గంటల నుండి 12 గంటల వరకు రెండు గంటలపాటు కురిసింది.మండలంలోని పలు గ్రామాలలో చిరుజల్లు పడింది. పట్టణంలో వర్షం నీటితో రోడ్లకి ఇరువైపుల మోరీలలోకి సక్రమంగా నీరు పోకపోవడంతో జలమయమయ్యాయి.ముందస్తుగానే దుక్కులు దున్నుకుని విత్తనాలు విత్తిన రైతులకు ఈ వర్షం ఎంతో ఉపయోగపడుతుంది.వర్షం పడడంతో పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ దుక్కులలో విత్తనాలు వ్యవసాయ కూలీల ద్వారా అచ్చులు ఏర్పాటు చేసుకొని విత్తారు.చిన్నపాటి వర్షానికి రోడ్డుపై వర్షపు నీరు డ్రయినేజీలోకి వెళ్లకుండా రోడ్డుపై నిలిచి సివిల్‌జడ్జి కోర్టు ముందు వర్షం నీరు నిలిచింది.లోపటికి వచ్చి పోయేవారికి ఇబ్బందిగా మారిన దయనీయ పరిస్థితి ఏర్పడింది.వర్షాకాలం మొదలులోనే ఇలాంటి పరిస్థితులు ఉన్నాయంటే వర్షాకాలం పూర్తి వరకు ఆలేరు పరిసప్రాంతా ప్రజలు ఎంతమంది ఎన్నిరోజులు ఇంకా అనేక రకమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందోనని స్థానికులు చర్చించుకున్నారు. ఏండ్లు గడుస్తున్నా ఈ సమస్య మున్సిపాలిటీ వారికి కనిపించడం లేదా, శాశ్వత సమస్య పరిష్కారానికి మోక్షం ఎన్నడో ప్రభుత్వ అధికారుల, ప్రజాప్రతినిధుల పనితీరు ఎలా ఉందోనని ప్రజలు పేర్కొంటున్నారు.



పిల్లల్లో పోషకాహార లోపాలు లేకుండా చూడాలి

- జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి

నవతెలంగాణ-రామన్నపేట

వేసవి సెలవులు ముగించుకొని విధుల్లో చేరిన అంగన్వాడీ టీచర్లు పిల్లల్లో పోషక ఆహార లోపాలు లేకుండా చూడాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి సూచించారు.సోమవారం మండలకేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో ప్రాజెక్టుస్థాయి సమావేశాన్ని సీడీపీఓ శాగంటి శైలజ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీచర్లు పిల్లలందరికీ సరైన పోషకాహారం అందించాలని, సెంటర్లకు సప్లై చేసిన గ్రోత్ మిషన్స్‌తో సరైన బరువులు, కొలతలు చూసి పిల్లల పరిస్థితిని తల్లిదండ్రులకు సమగ్రంగా వివరించాలని సూచించారు.లోప పోషణ లేని అంగన్వాడీసెంటర్లను తయారు చేయాలన్నారు.కిశోర బాలికలకు, బాలింతలకు, గర్భిణులకు, అంగన్వాడీ క్రమపద్ధతిలో పోషకా హారాన్ని అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూప ర్వైజర్లు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రాచకాలువ పనులను పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని వడపర్తి కత్వ నుండి భువనగిరి పెద్దచెరువులోకి నీళ్లు పోయే రాచకాలువపనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం భువనగిరి మండలపరిధిలోని హన్మాపురం గ్రామంలోని రాచకాలువ పనులను సీపీఐ(ఎం) నాయకత్వం,రైతులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. వర్షాకాలం నెత్తిమీదికి కొచ్చినా కాలువపనులను ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రభుత్వాన్ని, కాంట్రాక్టర్‌ను ప్రశ్నించారు. కాలువపక్కన ఉన్న రైతులు కాలువ తీస్తుంటే తమ పంటపొలాలు ధ్వంసమయ్యాయని,వాటికి నేటికీ ఎందుకు నష్టపరిహారం ఇవ్వలేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా కాలువ కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కాలువపనులు పూర్తి కావడానికి యుద్ధప్రాతిపదికన నిధులు తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులు కాలువలు దాటి తమ పంట పొలాలకు పొలాలకు వెళ్లడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రత్యామ్నాయ బాటలు కూడా లేవని ఇప్పటికైనా కాలువపై 14 చోట్ల బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని, కాల్వ మధ్యలో ఉన్న మట్టి కుప్పలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ఈవారం లోపు పనులు చేపట్టకపోతే రైతులను సమీకరించి కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య నాయకులు బండిశ్రీను, రైతులు పన్నాల సంజీవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అంజిరెడ్డి, సత్తిరెడ్డి, హరినాధరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మద్దుల ప్రభాకర్‌రెడ్డి, సోమఅంజయ్య, చందుపట్ల ఎల్లయ్య, మల్లేష్, కసరబోయిన శ్రీనులు పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

- మూడంచెల భద్రత

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపుకు స్థానిక అరోరా కళాశాలలో సర్వం సిద్ధమైంది.ఓట్ల లెక్కింపు ప్రాంతంలో పోలీసులు మూడంచెల భద్రతా చర్యలు చేపట్టారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈనెల 4 వ తేదీన అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి పూర్తయ్యాయి.

నియోజకవర్గాలుగా టేబుళ్లు, రౌండ్లు

ఇబ్రహీంపట్నం నియోజక వర్గం 343 పోలింగ్ కేంద్రాలకు గాను 20 టేబుళ్ల,18 రౌండ్లు, మునుగోడు సంబంధించి 317 పోలింగ్‌కేంద్రాలకు గాను 18 టేబుల్స్, 18 రౌండ్లు, భువనగిరి సంబంధించి 257 పోలింగ్‌కేంద్రాలకు సంబంధించి 14 టేబుళ్ల,19 రౌండ్లు, నకిరేకల్ సంబంధించి 311 పోలింగ్‌కేంద్రాలకు గాను 14 టేబుళ్ల,23 రౌండ్లు, తుంగతుర్తి సంబంధించి 326 పోలింగ్ కేంద్రాలకు గాను 18 టేబుల్స్, 19 రౌండ్లు, ఆలేరు సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుళ్ల, 23 రౌండ్లు, జనగాంకు సంబంధించి 278 పోలింగ్‌కేంద్రాలకు గాను 14 టేబుళ్ల, 20 రౌండ్ల ద్వారా కౌంటింగ్ నిర్వహించనున్నారు.ఈవీఎం కౌంటింగ్‌కు సంబంధించి ప్రతి టేబులు ఒక కౌంటింగ్ సూపర్వైజరు, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ , మైక్రో అబ్జర్వర్తో కలిసి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రౌండ్ ప్రకారం రిజల్టు నమోదు చేస్తారు, పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ప్రత్యేకహాల్ ఏర్పాటు చేశారు, హోమ్ ఓటింగ్, విధులలో వున్న సిబ్బంది సంబంధించిన ఓట్లను 14 టేబుల్స్ ద్వారా కౌంటింగ్ జరుగుతుంది, ఒక టేబుల్కు ఒక సూపర్వైజరు, ఇద్దరు అసిస్టెంట్లు, తహసీల్దార్ స్థాయి ఏఆర్ఓ.ఉంటారు.14 టేబుల్స్ సంబంధించి ఏఆర్ఓలను కేటాయిస్తారు.దీంతో పాటు సర్వీసు ఓటర్లకు సంబంధించి ఇటీపిబిఎస్ పద్ధతిలో స్కానింగ్ ద్వారా కౌంటింగ్ నమోదు చేయబడుతుంది.ఇద్దరు అబ్జర్వర్లు రాబర్ట్ సింగ్ క్షేత్రమయిమ్, ఎం.డి. ఎజబా హుస్సేన్ కౌంటింగ్ ప్రక్రియలను పరిశీలిస్తారు. బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి డ్యూటీ పాస్ అందజేశారు.సిబ్బంది ఆరుగంటలకు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం బ్యాలెట్ కౌంటింగ్ ఉదయం 8.00 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు.

మూడంచెల భద్రత ఏర్పాట్లు

అరోరా కాలేజీలో కౌంటింగ్ కోసం మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు.ప్రతి స్ట్రాంగ్‌రూమ్ వద్ద సీఏపీఎఫ్ భద్రతా సిబ్బందితో పాటు స్టేట్ సాయుధ సిబ్బంది, ఏఆర్‌ఫోర్స్, సివిల్‌ఫోర్స్ ఉంటుంది.స్పెషల్ స్ట్రైకింగ్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు.పాసులేకుండా ఎవర్ని లోపలికి అనుమతించరు. పోలీసు బారికేడింగ్ నుండి వాహనాలను అనుమతించరు. రిటర్నింగ్ అధికారి, అబ్జర్వర్స్, అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుంది. మీడియా పాయింట్ కోసం ఏర్పాటు చేయనున్నారు, మీడియా సిబ్బంది ఎస్కార్ట్ అధికారితో వెళ్లి కవర్ చేయాల్సి ఉంటుంది.అభ్యర్థులకు మాత్రం అన్ని సెగ్మెంట్లకు అనుమతి ఉంటుంది.పోలీసు హెల్ప్‌లైన్ కూడా ఏర్పాటు చేశారు.కౌంటింగ్‌కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది.

పార్టీల ఏజెంట్లకు అవగాహన

వివిధ రాజకీయ పార్టీలు ఓటు లెక్కింపు పద్ధతి ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ రెండు రోజుల



కిందటే ప్రత్యేక సమావేశం నిర్వహించింది.సీపీఐ(ఎం), కాంగ్రెస్‌లు సోమవారం ఏజెంట్లకు సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాయి.కాంగ్రెస్,సీపీఐ(ఎం),బీఆర్ఎస్, బీజేపీల ఏజెంట్లు సోమవారం సాయంత్రమే భువనగిరికి చేరుకోనున్నారు.



ప్రజల పక్షాన పనిచేస్తున్న బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారం కొరకు పనిచేస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సోమవారం చెప్పారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని, ఆలేరు ప్రభుత్వాస్పత్రి వద్ద డయాలసిస్ సెంటర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డితో కలిసి పండ్లు పంపిణీ చేశారు.ఆస్పత్రిలోనూ ఉన్న వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.బీఆర్ఎస్ పార్టీ ఏకైక ఎజెండాతో తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు కోసం ఏర్పాటైందన్నారు.అందుకు అనుగుణంగా ఉధృతమైన ఉద్యమంతో రాష్ట్రం సాధించామన్నారు.సాధించిన తెలంగాణ రాష్ట్రంలో సబ్బండవర్గాలకు కలుపుకుపోతూ, ప్రతి వ్యక్తి సంక్షేమాన్ని, ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షిస్తూ అనేక పథకాల ద్వారా అభివృద్ధి పనులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో చేయడం జరిగిందని గుర్తు చేశారు.రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశంలోనే అగ్రభాగన నిలిపామన్నారు.రాష్ట్రం ఏర్పడి దశాబ్దం కావస్తున్నందున బీఆర్ఎస్ సంబురాలు నిర్వహిస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేస్తూ, పార్టీ జెండాను సైతం ఎగరవేశామని చెప్పారు.గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ , ప్రజల పక్షాన పని చేస్తామన్నారు. పార్టీ పిలుపుమేరకు ప్రతికార్యకర్తా పని చేయాలన్నారు.భవిష్యత్‌లో మంచికాలం వస్తుందన్నారు.నాలుగు నెలల కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చుక్కలు చూపిస్తుందన్నారు. ప్రజల బాధ కోసం పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్, కొలుపుల హరినాథ్, మాజీ ఎంపీపీ క్యాసాగల్లఅనసూయ, పత్తి వెంకటేష్, కుండె సంపత్ ,కుతాటి అంజన్, బింగిరవి, సీస సత్తయ్య , నారాయణ సిద్ధులు, ఎండి ఫయాజ్, పూలశ్రావణ్, జింకల భరత్, మహమ్మద్ ,టింకు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక స్థానాలు గెలుచుకుంటాం

- కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరితో పాటుగా పది,పన్నెండు ఎంపీ స్థానాలను కాంగ్రెస్ గెలుస్తుందని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం భువనగిరి దీప్తి హోటల్‌లో ఓట్ల లెక్కింపు ఏజెంట్ల సమావేశం నిర్వహించిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో 77 శాతం పోలింగ్ నమోదు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో షేర్ మార్కెట్‌కు సంబంధించిన బ్రోకర్లంతా గుజరాత్‌లోనే ఉంటారని తెలిపారు. ఎగ్జిట్‌పోల్స్ కూడా షేర్ మార్కెట్‌ను తలపిస్తున్నాయన్నారు.పలు సంవత్స రాలుగా దేశ ప్రజల విశ్వాసం కోరుకున్న ఇండియా టుడే లాంటి సంస్థలు ప్రజల్లో కల్పించే విధంగా ఎగ్జిట్‌పోల్స్ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రజల్లో అనుమానం రాకుండా బీజేపీకి పరోక్షంగా మద్దతు ప్రకటించేందుకు తెలంగాణలో బీఆర్ఎస్ పలు పార్లమెంట్ నియోజకవర్గం బలహీన అభ్యర్థులను ప్రకటించిందన్నారు. లోపాయికారీ ఒప్పందంతో నిశ్శబ్దంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి తమ ఓట్లు బదలాయించిందని ఆరోపించారు.భువనగిరి ఎంపీగా నేను విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నారు.ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీకి సహకరించిందని,ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బీఆర్ఎస్‌కు



సహకరించిందన్నారు.ఏది ఏమైనా 10 శాతం ఓట్ల తేడాతో తాను విజయం సాధించబోతున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్‌ప్రమోద్‌కుమార్, ఎంపీటీసీ పాశం శివనంద్, మహ్మద్ అతహార్ పాల్గొన్నారు.

ఎరువుల షాపులలో విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలోని మన గ్రోమోర్, శ్రీ లక్ష్మీనర్సింహ, బజ్జూరి విశ్వనాథం, ఫ్యూచర్ క్రాప్ కేర్ సెంటర్, ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని రాజరాజేశ్వర, ఆగ్రోస్ రైతు సేవాకేంద్రం విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆలేరు ఏడీఏ వెంకటేశ్వరరావు సోమవారం విస్తృతంగా తనిఖీ



చేశారు. విత్తనాల స్టాక్ రిజిష్టర్లును,విత్తన ప్యాకెట్లపై గల వివరాలను పరిశీలించారు.విత్తనాల ఎరువుల దుకాణాలలో ప్రతిరోజు తప్పకుండా స్టాక్‌బోర్డులను రాయాలని సూచించారు. ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాల నిల్వలను తనిఖీ చేసి స్టాక్‌బోర్డులను రాయాలని దుకాణదారులకు సూచించారు.స్టాక్‌బోర్డులో స్టాక్ ఉండి ఆ విత్తనాలు రైతులకు ఇవ్వకపోయిన వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.రైతులు వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృతడీలర్ల దగ్గర నుండి మాత్రమే విత్తనాలును కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు కావాల్సిన విత్తనాలనిన అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తనాలను తప్పకుండా నిర్దేశించిన ధర మేరకు మాత్రమే అమ్మాలని, అంతకు ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్ పై వివరాలను సరిచూసుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేశాక బిల్లు రశీదు తప్పకుండా తీసుకోవాలని చెప్పారు. విత్తనాల ప్యాకెట్లను బిల్లు రశీదులను పంటకాలం పూర్తయ్యేవరకూ జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు.ఈ తనిఖీలలో ఏఈఓలు రాకేష్, వేణు,శివకుమార్, ఎరువుల దుకాణాల నిర్వాహకులు శ్రీనివాస్,జలంధర్, రాజేశ్వర్, రవి, అజయ్, నరేందర్, రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | జూన్ 04 . 2024 | www.navatelangana.com

విచారణ అధికారిగా అదనపు కలెక్టర్

- పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశం



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ మున్సిపాలిటీ పాతబస్తీ లో గల హిందూపూర్ వాటర్ ట్యాంక్ లో శవం సంఘటనపై జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి స్పందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్రను విచారణ అధికారిగా నియమించారు. సంఘటనపై పూర్తిస్థా యిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

మంత్రి కోమటిరెడ్డి బావ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బావ కొలను వెంకట్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

ఆర్టీవో కార్యాలయంలో చెక్ బుక్ మాయం

- ఫోర్జరీ సంతకాలతో నగదు డ్రా
- సంతకం తేడా కనిపించడంతో వెలుగులోకి
- సిబ్బంది పాత్ర పై విచారణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడః ఆర్డీవో కార్యాలయంలో చెక్కులు మాయం కాగా ఆ చెక్కుల ద్వారా ఆర్డీవో సంతకాన్ని ఫోర్జరీ చేసి నగదు విత్‌డ్రా చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.

యాదాద్రి పవర్ ప్లాంట్ భూనిర్వాసితుల కోసం నష్ట పరిహారం అందించిన ప్రభుత్వం భూనిర్వాసితుల పేరిట కొందరు ప్రభుత్వ సొమ్మును కాజేశారు. 2018లో ఆర్డీవోకార్యాలయంలో ఓ చెక్‌బుక్కును తస్కరించారు. ఆ బుక్కులో అదే సంవత్సరంలో ఒక చెక్కు ద్వారా రూ.4.34కోట్ల నిధులను అధికారులు డ్రా చేసి భూనిర్వాసితులకు అందచేశారు. ఆ బుక్కులో మిగిలిన 49 చెక్కులు మాయమయ్యాయి. ఆ చెక్కుల ద్వారా భూనిర్వాసితుల పేరిట నిధులు మాయం చేస్తూ పట్టుబడ్డారు. గతంలో వాటర్ ప్లాంట్ పేరిట జారీ అయిన రూ.25లక్షల చెక్కు విషయంపై కూడా అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఫోర్జరీ సంతకంలో నిధులు డ్రా...

స్థానిక ఐడీబీఐ బ్యాంకుకు సంబంధించిన చెక్కు బుక్‌ను తస్కరించిన వారు ఆ చెక్కు బుక్‌లో ఇప్పటికే మూడు చెక్కులద్వారా సుమారు రూ.15.35లక్షలను డ్రా చేశారు. ఇందులో చెక్ నెంబర్లు 114469, 114463, 114468 చెక్కుల ద్వారా ఒక్కొక్క చెక్కు ద్వారా రూ.5.45లక్షలను గత ఆర్డీవో చెన్నయ్య సంతకాన్ని ఫోర్జరీ చేసి ఎస్.లింగస్వామి పేరిట

రెండు చెక్కులు, బొడ్డుపల్లి కోటయ్య పేరిట ఒక చెక్కుతో నిధులను డ్రా చేశారు. చెక్కుల్లో అక్షరాల రూపంలో తప్పుగా రాసినా డబ్బులు విత్‌డ్రా జరిగింది. దానిపై అనుమానలు

వ్యక్తమవుతున్నాయి. దొండ శ్రీకాంత్‌యాదవ్ నాలుగవ చెక్కు1144'70 నెంబర్‌గల చెక్కును రూ.5.45లక్షలను డ్రా చేసేందుకు ప్రయత్నించగా గత ఆర్డీవో సంతకం తేడా కనిపించడంతో బ్యాంక్ అధికారులు రెవెన్యూ అధికారులను సంప్రదించి ఆరా తీశారు. రెవెన్యూ అధికారులు గత ఆర్డీవోకు వాట్సాప్ ద్వారా చెక్కును పంపగా తన సంతకం కాదని చెప్పడంతో ఫోర్జరీ సంతకంగా భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఫోర్జరీ సంతకంతో నిధులను డ్రా చేస్తున్నట్లు గుర్తించి రెవెన్యూ అధికారులు అన్ని బ్యాంకుల

భాతాలను ఫ్రీజ్ చేశారు. దీనిపై ఈనెల 15న వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకోని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయన్నీ జిల్లా కలెక్టర్, ఎస్పీకి కూడా సమాచారం అందించారు.

నిందితుల్లో ఇద్దరు సాఫ్ట్‌వేర్లు...

ఫోర్జరీ సంతకంతో భూనిర్వాసితుల పేరిట నిధులు డ్రా చేస్తున్న విషయంపై పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. ఆర్డీవో ఫిర్యాదు మేరకు 420, 406, 468, 471 ఐపీసీ సెక్షన్ల కింద క్రైమ్ నెం. 130/2024 కేసు నమోదు చేశారు. మూడు చెక్కులు డ్రా చేసిన వారిలో ఇద్దరు నల్లగొండకు చెందిన సాఫ్ట్‌వేర్‌లు ఉన్నట్లు గుర్తించారు. ఈ చెక్‌బుక్కు మాయం పై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఒక ఆవుట్‌సోర్సింగ్ ఉద్యోగి పాత్ర ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తూ దర్యాప్తు

చేస్తున్నారు. కాగా ఈవిషయం పై పోలీసులు రెవెన్యూ కార్యాలయంలో కింది స్థాయి అధికారులను విచారించినట్లు సమాచారం.

సీపీఐ మహిళా సమాఖ్య వ్యవస్థాపక దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల



జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) వ్యవస్థాపక దినోత్సవాన్ని నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ పతాకాన్ని జాతీయ మహిళా సమాఖ్య సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. భారతదేశంలో మహిళల కోసం ఒక సంఘం ఉండాలని, ఆనాటి ప్రముఖ మహిళా కమ్యూనిస్టు యోధులు స్థాపించిన సంఘమే ఎన్ఎఫ్ఐడబ్ల్యూ (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్) అని ఆ సంఘానికి అనుబంధంగా తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించామని, భారతదేశంలో మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన ఘన చరిత్ర మహిళా సమాఖ్యదే నని, సిపిఐ పార్లమెంటు సభ్యురాలు గీతా ముఖర్జీ పార్లమెంటులో మహిళా సమాఖ్య బిల్లు ప్రవేశపెట్టారని ఆమె గుర్తు చేశారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు నాగలక్ష్మి, సత్యవతి, శ్రావణి, సైదమ్మ అరుణ ఆశాబేగం ఇటుల లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పాన్‌కార్డ్ యేతర వేతనాలు చెల్లించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బచ్చలకూరి రాంచరణ్



నవతెలంగాణ-చివ్వేంల

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పాన్ కార్డు అవసరం లేకుండా నగదు చెల్లించాలని సీపీఐ(ఎం) మండల పార్టీ కార్యదర్శి బచ్చలకూరి రాంచరణ్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలు రెండు నెలలుగా పనిచేస్తున్నా నేటికీ నగదు తీసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాన్ కార్డ్, ఆధార్ లింక్ తప్పనిసరి చేయాలనే నిబంధనతో పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా నగదు పొందలేకపోతున్నారని తక్షణమే పాత పద్ధతి ద్వారానే నగదు చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ కూలీలకు 60 శాతం మందికి పాన్ కార్డు లేకపోవడంతో డబ్బులు తీసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో.. మున్సిపల్ సిబ్బందికి గాయాలు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ సిబ్బంది బానోతు సోములు వ్యవసాయ మార్కెట్ రెండో గేటు ముందు రోడ్డుపై వ్యర్థ పదార్థాలను, చెత్తను ట్రాక్టర్ పై నిలబడి సేకరి స్తున్న క్రమంలో సూర్యాపేట నుండి జనగాం రోడ్డువైపుగా అధిక స్పీడ్‌తో వచ్చిన ట్రావెలర్ TS 29 UB 6777 గల వాహనం అతివేగంగా వచ్చి మున్సిపాలిటీ వాహనం ట్రాక్టర్ను వెనకగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రాక్టర్‌పై ఉన్న బానోతు సోములు ఎగిరి రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయాలు కావడంతో అపస్మారక స్థితికి గురైనారు. తీవ్ర రక్తస్రావంతో సోములను సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కు అత్యవసర వైద్యానికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలన చేసి వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించారు.

ప్రమాదం జరిగితేనే ఉర్కొస్తారా...!

సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి గాదె నరేందర్

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సుభాష్ రోడ్డులో రాస్తారోకో

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట పట్టణంలోని పాతచాపల మార్కెట్ నుండి పట్టణం మధ్య గుండ మల్లికార్జున రైస్‌మిల్ వరకు వెళ్లే రోడ్డులో ప్రమాదం జరిగితేనే గాని ఆర్ అండ్‌బీ అధికారులు ఉర్కొస్తారా...! అని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతు ప్రశ్నించారు. సోమవారం గుంతలమయంగా మారిన గ్రామపంచాయతీ సమీపంలోని సుభాష్‌రోడ్డులో పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.ఓఆర్అండ్‌బీ అధికారులు లారా మా ప్రాణాలు అంటే మీకు లెక్క లేవా... మాకు ప్రమాదం జరుగుతుందంటే మీకు పట్టదా, రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని నినదించారు.అనంతరం వారు మాట్లాడుతూ మూడు నెలల నుండి రోడ్డు గుంతలుగా ఏర్పడి ప్రయాణికులకు, వాహనాలకు, ద్విచక్ర వాహనదారులకు, బాటసారులకు ప్రమాదకరంగా మారిన ఈ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని 15 రోజుల కింద ఆర్అండ్‌బీ డీఈఈకి వినతిపత్రం అందజేసినా ఇంతవరకు స్పందన లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు.దీంతో రాస్తారోకో కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపామన్నారు. ప్రతిరోజు ఈ రోడ్డు కుండా భారీ వాహనాల నుంచి వేల సంఖ్యలో ద్విచక్ర, ఇతర వాహనాల వరకు నడిచే ప్రధాన దారి ఇరుకుగా ఉండడమే కాకుండా ఈ రోడ్డులో ప్రమాదకరంగా గుంతలు ఏర్పడడం వలన ఇప్పటికీ అనేక ప్రమాదాలు జరిగాయని, అనేక మంది క్షతగాత్రులు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులలో చలనం లేకపోవడం సరికాదన్నారు.విషయం తెలుసుకున్న ఎస్సై మల్లయ్య సంఘటనాస్థలానికి చేరుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని సర్దిచెప్పడంతో రాస్తారోకోను విరమించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణకార్మిక సంఘం గొరిగే సోములు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పిట్టల శ్రీను, భావండ్లపల్లి సత్యం, మునుకుంట్ల లెనిన్, బోళ్ల వెంకన్న, ఆముద ఆంజనేయులు, తరికొప్పుల వెంకటరెడ్డి, గంజి అశోక్, వేముల మల్లేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగురాలిపై ఇద్దరు వ్యక్తులు లైంగికదాడి !

నవతెలంగాణ-నేరేడుచర్ల

మానసికంగా వికలాంగురాలైన ఓ మహిళపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడికి పాల్పడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్ల మండల పరిధిలోని కల్లూరు గ్రామ పంచాయతీ అవాస గ్రామమైన లాల్ లక్ష్మీపురం గ్రామంలో మానసిక వికలాంగురాలు, మతి స్థిమ్మితం లేని మహిళపై అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బలవంతంగా లైంగికదాడికి పాల్పడినట్టు బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

పాలిటెక్నిక్‌లో జెడ్పీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి





సోమవారం వెలువడినటువంటి పాలిటెక్నికల్ ప్రవేశ పరీక్షలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అధిక మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందినటువంటి బెక్కం పవన్ 120 మార్కులకు గాను 113 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 149వ ర్యాంకు సాధించగా, అట్టెల్లి శృతి 99 మార్కులు సాధించగా 1340 వా ర్యాంకు , దువ్వ ప్రేమ్చంద్ 76 మార్కులు సాధించి7291 ర్యాంకు కొర్ర నితిన్ 74 మార్కులు సాధించి 8431 ర్యాంకు సాధించి మంచి ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల ప్రతిభకు కారణం పాఠశాలకు చెందినటువంటి గణిత శాస్త్రం ఉపాధ్యాయుడు కొలనుపాక శ్రీపతిరావు విద్యార్థులకు జూమ్ ప్లాట్ ఫామ్ ద్వారా ఆన్లైన్లో ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. అభినందించిన వారిలో ఉపాధ్యాయులు కొలనుపాక శ్రీపతిరావు, గిరి లక్ష్మయ్య, సూర్య ,సైదా నాయక్ ,జనార్ధన్ రెడ్డి, ఎస్. శ్రీనివాసులు, జగదీష్ ,తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

తప్పులు లేకుండా ఓట్ల లెక్కింపు చేయాలి

- మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నేడు నల్గొండ పట్టణం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాంలో నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపును సజావుగా, ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి అన్నారు. సోమవారం ఆయన కౌంటింగ్ ఎన్నికల పరిశీలకులు ఉపేంద్ర కుమార్‌తో కలిసి దుప్పలపల్లి గోదాంలో పార్లమెంటు ఎన్నికల ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను, అలాగే కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందే అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించిన వివరాలను రౌండ్ల వారిగా మీడియాకు, ప్రజలకు తెలిసే విధంగా ముఖ్యమైన ప్రాంతాలలో పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే కౌంటింగ్ కేంద్రంలో ఏజెంట్లు,అభ్యర్థులు, సిబ్బంది అలాగే కౌంటింగ్ హాల్ ఇంచార్జ్ లు తదితరులకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల మరమ్మతు పనులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర విద్యాశాఖ జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు పునర్‌ప్రారంభించనున్న నేపథ్యంలో, ఆలేరు మండ లంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా, పాఠశాలల మరమతుపనులు చురుకుగా జరుగుతున్నాయని ఎంపీడీఓ ఎం సత్య ఆంజనేయప్రసాద్ తెలిపారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.మండలంలోని 19 పాఠశాలలగాను మరమ్మతుపనుల కోసం రూ.41.92లక్షల నిధులు కలెక్టర్ హనుమంతు కె.జెండగే మంజూరు చేశారన్నారు.ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, యూపీఎస్, పీఎస్సీ స్కూళ్లలో పనులు, తాగునీరు, మూత్రశాలలు, విద్యుత్‌సదుపాయం, మైనర్ రిపేర్ పనులు చురుకుగా సాగుతున్నాయని వివరించారు.పనులు సత్వరమే పూర్తి చేయాలని కమిటీలను ఆదేశించామన్నారు.

సీఎస్ఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల కరపత్రం విడుదల

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని సీఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వివిధ కోర్సుల కరపత్రాన్ని టీపీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, ఆర్కే హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ రాజ్‌కుమార్, పూర్వ విద్యార్థుల సంఘం కో కన్వీనర్ కొలుపుల వివేకానంద, కళాశాల ప్రిన్సిపాల్ డి.పాపిరెడ్డిలు సోమవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు. భువనగిరి పట్టణానికి తలమానికమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, అధునాతన విశాలమైన క్రీడామైదానం, క్రీడా సామాగ్రి కలదన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, విద్యార్థులకు రూ. 8000 ఉపకార వేతనం లభించే అవకాశం ఉందన్నారు.బోధన ఆంగ్లం, తెలుగుమీడియంలో కలదన్నారు. ఒకేషనల్ కోర్సులు లైవ్‌స్టాక్ మేనేజ్మెంట్,డెయిరీ టెక్నాలజీ, (ఎల్ఎంఅండ్‌డీటీ), అకౌంటెన్సీటాక్సేషన్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్, ఫార్మా టెక్నాలజీ, కోర్సులు ఉన్నాయని, ఈఅవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు షేక్ హమీద్‌పాషా, ఏషాల అశోక్, వెంకటనర్సింహారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి హాకీ శిక్షణా శిబిరం

నవతెలంగాణ -చిట్యాల టౌన్



మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో మే 1 నుండి జూన్ 3 వరకు రాష్ట్ర యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 70 మంది విద్యార్థులకు నిర్వహించిన వేసవి ఉచిత హాకీ క్రీడ శిక్షణ కార్యక్రమం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా హాకీ శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రభుత్వం తరఫున క్రీడా శాఖ అధికారి మకుబుల్ మహమ్మద్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుంకర ధనమ్మ, ఎంపీటీసీ పెద్దగోని సత్యం యాదవ్, గంగాపురం రాము, కొండ పరమేష్, మర్రి కల్పన, జన్నపాల కిషన్ ,కె సత్యనారాయణ, సాగర్ల వెంకటేష్ , వరికుప్పల శేఖర్, ఉయ్యాల నాగరాజు వెలుగు చంద్రశేఖర్, రాము విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



లారీని వెనుక నుండి ఢీకొట్టిన ప్రయివేట్ బస్సు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 65 సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు క్లీనర్ మృతి చెందినట్లు ఎస్సై లింగయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్ర ప్రదేశ్ లోని కృష్ణాజిల్లా, కైకలూరు మండలం, బంజబలపట్నం గ్రామానికి చెందిన సోమల కుటుంబరావు (42) గత కొంతకాలంగా హైదరాబాద్ లోని కోమలి ప్రైవేట్ ట్రావెల్స్ లో బస్సు క్లీనర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి హైదరాబాద్ లోని బిహెచ్ఇఎల్ నుండి 37 మంది ప్రయాణికులతో విజయవాడకు బయలుదేరిన కోమలి ట్రావెల్స్ బస్సు చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామ శివారులోకి రాగానే భారత్ పెట్రోలియం బంకునుండి అకస్మాత్తుగా, అజాగ్రత్తగా లారీ రోడ్ మీదకు రావడంతో ట్రావెల్ బస్సు లారీనీ వెనుక నుండి ఢీ కొట్టింది దీంతో బస్సు క్లీనర్ కుటుంబరావు తోపాటు డ్రైవర్ మణికంఠకు గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో కుటుంబరావు మృతి చెందాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

5 నుండి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి జాతర

జాతరకు ముస్తాబవుతున్న ఆలయం

నవతెలంగాణ-వేములపల్లి

ఈనెల 5వతేదీ నుండి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి జాతర ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు జిన్న నాగిరెడ్డి ,అవిరేండ్ల వేణు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని రావులపెంట గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి 14వ కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఐదు,ఆరవ తేదీలలొ ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి జిల్లా స్థాయి కోలాట పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదవ తేదీన సుప్రభాత సేవ, మంగళ తోరణాలు, విగ్రహాలకు అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు, ఆరవ తేదీన గణపతి పూజ, లక్ష్మీ గణపతి హెూమం ,ఏడవ తేదీ అమ్మవారి బోనాలు, కళ్యాణం అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలు గురికాకుండా ఏర్పాట్లు చేశామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. మండలంలో అతి ముఖ్యమైన జాతరలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర ఒకటిగా పేరొందింది .పరిసర మండలాల్లోని గ్రామాల ప్రజలు ప్రతి ఏటా అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. మూడు రోజులుగా జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. మిర్యాలగూడ ,సూర్యాపేట నుండి బస్సు సౌకర్యం కలదన్నారు.

రాష్ట్రంలో ప్రతి పౌరుడి ఆరోగ్యం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత

నవతెలంగాణ -చిట్యాల టౌన్

రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరుడి ఆరోగ్యం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని రెండవ వార్డుకు చెందిన కూరాకుల బక్కమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో ఆమె ఆరోగ్య పరిస్థితిని కౌన్సిలర్ కోనేటి కృష్ణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాడు. వెంటనే స్పందించిన ఆయన 2,50,000 వేల ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. అట్టి మంజూరైన ఎల్‌ఓసి చెక్కును సోమవారం బక్కమ్మ కుటుంబ సభ్యులకు అందజేశాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, వార్డు కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ఎస్కే ఇబ్రహీం, ఏర్పుల పరమేష్, సిల్వేరు శేఖర్, బొబ్బల రామ్ రెడ్డి, కుక్కల మోహన్, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

హర్కా వేణుగోపాల్ రావుకి ఘన సన్మానం

నవతెలంగాణ-నూతనకల్

ఎల్పీజీ రామగుండం డిస్ట్రిబ్యూటర్ తెలంగాణ ప్రభుత్వ ప్రోటోకాల్ పబ్లిక్ రిలేషన్ సలహాదారుడు హర్కా వేణుగోపాల్ రావుకి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి సోమవారం హైదరాబాద్ కూకట్ పల్లిలో ఓ ఫంక్షన్ హాల్‌లో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్పీజీ సేవలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎల్పిజి డీలర్లు తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిపై సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

లైంగిక వేధింపుల విషయమై లోకల్ కంప్లయింట్ కమిటీ (ఎల్‌సిసి) రెండు దఫాలు నోటీలు జారీ చేసినప్పటికి కాపుగల్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హాజరు కాలేదని కమిటీ నివేదిక ఆధారంగా జరిగిన ఘటనపై డాక్టర్ ఎస్. కళ్యాణ్ చక్రవర్తిని సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నర్సింహాచారికి నివాళులర్పించిన దూదిమెట్ల

నవతెలంగాణ-చిట్యాల టౌన్



చిట్యాల మండలం నేరేడ గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన నాగార్జున నరసింహ చారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించిన మాజీ ఫిష్ అండ్ గోట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్. అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం నర్సింహా చారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నవీన్ రెడ్డి, చేన్నోజు పాండు, చేన్నోజు వెంకటాచారి, చేన్నోజు విష్ణుమూర్తి, ఐత రాజు నరేష్, మారోజు మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో జరిగిన తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భాషమల్ల భాస్కర్, స్వాతి దంపతుల కూతురు మరియు కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మందుల సామేలు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, నాయకులు గిలకత్తుల రాము గౌడ్, ఎల్సోజు నవీన్, దుండగుల యాదగిరి తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత

- కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు
- ఎన్నికలకౌంటింగ్‌కు 630 మంది అధికారులు,సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు
- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ అనిశెట్టి దుప్పలపల్లి గోడౌన్స్ నందు ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికతో పాటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 630 మంది అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి చందనా దీప్తి సోమవారం అన్నారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని నలుగురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగటం చేయకూడదని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నియమావళి ప్రకారం అనుమతులు లేకుండా సభలు సమావేశాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు సెల్ ఫోన్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, లిక్విడ్, వాటర్ బాటిల్ , పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే ప్రధాన ఏజెంట్లు/కౌంటింగ్ ఏజంట్లు/మీడియా ప్రతినిధులు ఎన్నికల అధికారి జారీచేసిన ఫోటో గుర్తింపు కార్డు తప్పక వెంట ఉంచుకొని తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా కేటాయించిన పార్కింగ్ స్థలం లోనే వాహనాలు పార్క్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ 'నూతనచిహ్నం'పై వినతి



నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ 'నూతన చిహ్నం'పై పలు సూచనలు చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ యదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏఓ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ నరేందర్ మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని మారుస్తూ, ఆ స్థానంలో కొత్త చిహ్నం తీసుకురావాలని ప్రకటించడాన్ని గమనించామని, దీన్ని ధర్మ సమాజ్ పార్టీ స్వాగతిస్తుందన్నారు.వివిధ పార్టీల నుండి, సంస్థల నుండి కూడా ప్రతిపాదనలు తమ ప్రభుత్వం స్వీకరిస్తున్నందున ధర్మ సమాజ్ పార్టీ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక చిహ్నాన్ని ప్రతిపాదిస్తున్నామని తెలిపారు.మేము ప్రతిపాదిస్తున్న చిహ్నంలోని గొప్పతనం ఏమిటంటే ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచిన ఉస్మానియా యూనివర్సిటీని దాని నుండి గౌరవ డాక్టరేట్ తీసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్‌ను ఈ చిహ్నంలో ఉంచామని తెలిపారు. ఇది మన తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ ఎంతో గంభీరమైన విషయమన్నారు. అగ్రవర్ణ భూస్వామ్య పాలకవర్గంపై అణగారిన వర్గాల రాజ్యం కోసం, హక్కుల కోసం యుద్ధం చేసిన పండగ సాయన్న, సర్దార్ సర్వాయి పాపన్న, సమ్మక్క సారలక్కల చిత్రాలను కూడా ఈ తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదిత చిహ్నంలో ఉంచామని తెలిపారు.ఈ ప్రతిపాదిత చిహ్నంలో ఉంచిన ఈ ఆరు చిత్రాలు సమాజంలో సమానత్వ భావనని, పీడిత వర్గాల యోధుల పోరాట స్పూర్తిగా, భావి తరాల తెలంగాణ ప్రజలకు స్పూర్తి అవుతుందన్నారు. తెలంగాణ వైభవోపేతమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అవుతుందని తెలిపారు. ఈ చిహ్నాన్ని తమ ముందు (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు) ధర్మ సమాజ్ పార్టీ నుండి ప్రతిపాదిస్తున్నామని తెలియజేశారు. తప్పకుండా దీనిని ఆమోదించి మీకు మీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పట్ల సమానత్వ భావన ఉందని తెలియజేయాలన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా నాయకులు గాలయ్య, లింగస్వామి, మహేష్, రాకేష్, శాంతి కుమార్, శ్రీకాంత్, సురేష్, వెంకటేష్, శ్రీకాంత్ ఉన్నారు.



అనాథపిల్లలకు ప్రవేశ పరీక్ష లేకుండా అన్ని గురుకులాల్లో సీట్లు

- బాలల సంక్షేమ సమితి చైర్మెన్ చింతాకృష్ణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

అనాథ పిల్లలకు ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాల్లో చేర్పించేందుకు నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా జిల్లాలో చేపట్టామని జిల్లా బాలల సంక్షేమ సమితి (జువైనల్ కోర్టు) చైర్మెన్ చింత కృష్ణ తెలిపారు. సోమవారం మిర్యాలగూడ మండల పరిషత్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన ఉన్న జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఆదరణ, పరిరక్షణ అవసరంపై బాలల ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పిఓఐసి ఆధ్వర్యంలో సర్వే నిర్వహించగా సుమారు 45 మంది పిల్లలు తల్లి దండ్రులు చనిపోయి అమ్మమ్మ, తాతల, మామయ్య తదితరులు దగ్గర ఉండి కొంతమంది చదువుకుంటున్నారని మరి కొంతమంది బడుల్లో చెరలేదన్నారు. పోషిస్తున్న వారిపై భారం పడకుండా అనాథ పిల్లల స్థాయిని బట్టి ఆయా తరగతుల్లో చేర్పించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ గురుకులాల్లో ఖాలీలున్నాయో అక్కడ పిల్లలను చేర్పించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఒక్కో విద్యార్థిపై లక్షన్నర వరకు ఖర్చు చేసి గురుకులాల్లో ఉన్నత ప్రమాణాలతో పాఠశాల, కళాశాల స్థాయి నాణ్యమైన విద్యనందిస్తున్నారని, వాటిలో సీటు దొరకడం కష్టమైన జిల్లా కలెక్టర్ చొరవతో అనాథల బంధువులపై భారం పడకుండా ఈ సౌకర్యం కల్పించారన్నారు. ప్రతి విద్యార్థి వయస్సు, తరగతిని బట్టి ఆయా గురుకులాల్లో సీటు కల్పిస్తారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో బాలల సంక్షేమ సమితి (జువైనల్ కోర్టు) సభ్యులు కొండ వెంకన్న, భాస్కర్, వెంకటరమణ, లీగల్ ఆఫీసర్ ఎం. వెంకన్న, పిఓఐసి తేజ, పిఓఎన్ఐసి విద్య పాల్గొన్నారు.

24 గంటలలోపే చోరీకేసును ఛేదించిన పోలీసులు

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న ఓ ఇంటిలో నాలుగున్నర లక్షల నగదు చోరీకి గురైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఈ విషయంపై తుంగతుర్తి పోలీసులు 24 గంటలు గడవకముందే నిందితుడిని అరెస్టు చేసి సొమ్ము రికవరీ చేయడం జరిగింది. సీఐ శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు కల్లూరి సురేష్ తండ్రి సోమయ్య వృత్తి పెయింటర్ నివాసము తుంగతుర్తి. దొంగిలించిన డబ్బుతో రూ.28 వేల విలువ గల వివో ఫోన్ కొన్నట్టు తెలిపారు. కేసును ఛేదించిన తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు, మద్దిరాల ఎస్ఐ మధు నాయుడు, ఏఎస్ఐ భగవాన్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ సతీష్, విజయ్ కుమార్, రైటర్ లింగరాజు హోం గార్డ్ రవి, వెంకన్నలను డీఎస్పీ అభినందించినట్లు తెలిపారు.



పిల్లలు చదువుతో పాటు ఆటపాటల్లో ముందుండాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

పిల్లలు చదువుతో పాటు ఆటపాటల్లో ముందుండాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. సోమవారం మున్సిపల్‌కేంద్రంలోని చందన పాఠశాలలో సమ్మర్‌క్యాంపు దిగ్విజయంగా పూర్తిచేసిన సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధక్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.విద్యార్థులకు నృత్య ప్రదర్శన, క్రాఫ్ట్ కు సంబంధించిన వస్తువులు తయారుచేయడం, ఆటపాటలు ఆడిపాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చాలని తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ తరుచుగా చేసే పనుల కన్నా అరుదుగా నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో సమయపాలన, తెలియని విషయాలమీద అవగాహన పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేశ్, పాఠశాల డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్, డ్యాన్స్ మాస్టర్ అశ్విని, ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, రేణుక, పద్మ, అర్చన, జగదీశ్వరి, స్వప్న, కవిత పాల్గొన్నారు.



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించడంలో వివక్ష తగదు

నవతెలంగాణ- చిట్యాల టౌన్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల్లో తెలంగాణ ఉద్యమకారులను ఆహ్వానించడంలో రాజకీయ వివక్ష చూపడం దారుణమని, ఈ చర్య ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమ కారుడు కూనూరు సంజయ్ దాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంటికి నిద్ర లేకుండా అహర్నిశలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక రూపాల్లో పోరాటాలు చేసిన ఉద్యమ కారులకు స్వరాష్టం లోను అవమానాలు ఎదురైతున్నాయి అన్నారు. ఎన్నో అక్రమ కేసులు ఎదురుకొని రోజుల తరబడి, నెలల తరబడి జెల్లో ఉన్న నాలాంటి ఎంతో మంది ఉద్యమ కారులను ఆహ్వానిచడంలో వివక్ష చూపడం సిగ్గుచేటు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమ కారులకు ఇస్తానన్న 250 గజాల ఇంటి స్థలం హామీ నెరవేర్చాలని, భారత స్వాతంత్ర ఉద్యమ కారులకు ఇస్తున్న అన్ని రకాల ప్రభుత్వ పథకాలు తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమ కారులకు ఇవ్వాలని సంజయ్ దాస్ డిమాండ్ చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కోదాడరూరల్

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన పట్టణంలో అరుణ హాస్పిటల్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలోని అరుణ హాస్పిటల్ పక్కన గల ఖాళీ స్థలంలో సుమారు 40-45 ఏండ్ల వయస్సు కలిగిన ఒక గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం మున్సిపాల్టీ సిబ్బంది చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే టౌన్ సిఐ రాము, టౌన్ సీఐ రంజిత్ రెడ్డి సిబ్బందితో వెళ్ళి పరిశీలించగా శవం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉందని, నలుపు రంగులో, మీడియం పర్సనాల్టీతో ఉన్నాడు. శవం ఆనవాళ్ళ సుమారు 5.5 ఎత్తు ఉన్నాడు, శవమును గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీకి తరలించి పోస్టుమార్టం జరిపించనైనది. శవం, ఆనవాళ్లను బట్టి యాచక వృత్తికి చెందిన వాడిగా గుర్తుపట్టారు. మున్సిపాల్టీ సిబ్బంది ఫిర్యాదు మేరకు టౌన్ సిఐ రాము పర్యవేక్షణలో టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.





విద్యుద్ఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పల్లగట్టుతండాలో రైతు మెగావత్ సేవ ఆవు సోమవారం ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతమై మృతి చెందింది.తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితరైతు కోరుతున్నారు.



మున్సిపల్ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

పట్టణంలోని గాంధీనగర్‌లోని శివాలయంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అల్పాహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగారంశంకర్, వెలిగి సురేందర్, సామలభాస్కర్, రంగ రవి, పల్లెపాటి రామాంజనేయులు, రాజు పాల్గొన్నారు.



పాలీసెట్‌లో సత్తా చాటిన ఆస్క్ విద్యార్థులు

- రాష్ట్రస్థాయిలో 29వ ర్యాంక్ సాధించిన మణిదీప్

నవతెలంగాణ-కోదాడరూరల్

అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం(ఆస్క్) ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ పొందిన విద్యార్థులు సోమవారం విడుదలైన ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి సత్తా చాటారు. వీరిలో నూనె మణిదీప్ రాష్ట్రస్థాయిలో 117 మార్కులు సాధించి 29వ ర్యాంకును, గంధం స్రవంతి 105 మార్కులు సాధించి 617 ర్యాంకును సాధించారు. కొంగ భవ్యశ్రీ 101 మార్కుల తో1011 ర్యాంకు. గంజి రూప శ్రీ మార్కులు 93 ర్యాంకు 1529 ఇలా పదివేలలోపు 12 ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఆస్క్ వ్యవస్థాపకులు ఇరిగేషన్ ఏఈ బల్గూరి దుర్గయ్య అధ్యక్షతన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో కష్టపడి చదివి మరిన్ని విజయాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, అమరబోయిన వెంకటరత్నం, చేకూరి రమేష్, కోర్స్ కో ఆర్డినేటర్ గంధం బుచ్చా రావు, చెరుకుపల్లి కిరణ్, కే శ్రీకాంత్, గంధం పండరి బాబు పాల్గొన్నారు.



విద్యార్థి అమరులకు కొవ్వొత్తులతో నివాళులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు పీహెచ్‌డి పట్టభద్రుడు తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన విద్యార్థి అమరులకు క్రోవత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రావడానికి ముఖ్య కారణం ఓయూ విద్యార్థుల ఉద్యమ ఫలితం అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి గౌరవం ఉంటుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విద్యార్థి నాయకులు టిపిసిసి స్టేట్స్ స్పోకెన్ పర్సన్ చనగాని దయాకర్, కాంగ్రెస్ నాయకులు దాచేపల్లి వెంకన్న మరియు తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.